# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## అడ్మినిస్ట్రేటివ్ క్యాంప్ ఆఫీస్, గుంటూరు-522 509

## డిప్లొమా కోర్సుల ప్రవేశము కొరకు రెండవ విడత కౌన్సిలింగ్ తేదీల ప్రకటన

**ప్రవేశ ప్రకటన నెం. 3479 / పాలిటెక్నిక్స్/2016 (3)** **తేది: 24.10.2016**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రియ వ్యవసాయం మరియు మూడు సంవత్సరముల వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులకు 2016-17 విద్యా సంవత్సరము నకు గ్రేడ్ పాయింట్ యావరేజ్ ను అనుసరించి ఇదివరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులను రెండవ కౌన్సిలింగ్ కు పిలవడం అయినది. కావలసిన సంఖ్య కంటె అధికముగా అభ్యర్థులను పిలవడం వలన పిలిచిన వారందరికి పాలిటెక్నిక్ లలో సీటు వస్తుందని హామీ ఇవ్వలేము. అర్హులైన అభ్యర్థులను కౌన్సిలింగ్ కు దిగువ పేర్కొన్న విధంగా ప్రాంతాల వారీగా, అభ్యర్థులను పిలవడం జరుగుచున్నది.

| తేదీ మరియు వారము | సమయం | వర్గము | గ్రేడ్ పాయింట్ యావరేజ్ |
|---|---|---|---|
| 02.11.2016 (బుధవారము) | 9.00 AM | అందరూ* (ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కావాలి) | 10.0 నుండి 9.4 వరకు |
| | 2.00 PM | అందరూ* (ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కావాలి) | 9.3 నుండి 9.2 వరకు |
| 03.11.2016 (గురువారము) | 9.00 AM | అందరూ* (ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధి అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతాల అభ్యర్థులు హాజరు కాకూడదు.) | 9.0 నుండి 7.7 వరకు |
| | 2.00 PM | అందరూ* (ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధి అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతాల అభ్యర్థులు హాజరు కాకూడదు.) | 7.6 నుండి 4.0 వరకు |
| 04.11.2016 (శుక్రవారము) | 9.00AM | అందరూ* (శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కాకూడదు | 9.0 నుండి 8.7 వరకు |
| | 2.00PM | అందరూ* (శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కాకూడదు | 8.6 నుండి 7.7 వరకు |
| 05.11.2016 (శనివారము) | 9.00AM | అందరూ* (శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కాకూడదు. | 7.6 నుండి 7.0 వరకు |
| | 2.00 PM | అందరూ* (శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం /ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి.) ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థులు హాజరు కాకూడదు. | 6.8 నుండి 4.0 వరకు |

***అందరూ అనగా OC, BC-A, B, C, D, E మరియు SC, ST అభ్యర్థులు**

Contd..

**ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధి లోని జిల్లాలు: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు మరియు, ప్రకాశం.**

**శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయ పరిధిలోని జిల్లాలు: నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు మరియు అనంతపురము**

**ముఖ్య గమనిక:** 1. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధి నుండి దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులు కేవలం అన్ రిజర్వడ్ కేటగిరిలో మెరిట్ ప్రాతిపదిక మీద 15% సీట్లకు మాత్రమే అర్హులు. రాష్ట్రపతి ఆర్డర్ (ప్రెసిడెన్షియల్ ఆర్డర్) ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు శ్రీ వెంటేశ్వర విశ్వవిద్యాలయము నకు మాత్రమే వర్తించును.

కౌన్సిలింగ్ కు హాజరు కాబోవు అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్లతో (1) ఎస్.ఎస్.సి. మార్కుల మెమో (2) ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివిన పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్లు, (3) ఎస్.ఎస్.సి. టి.సి (4) కుల ధృవీకరణ పత్రం (5) ఆదాయ ధృవీకరణ పత్రం (6) పాస్ పోర్టు సైజు ఫోటోలు 2 మరియు 2 సెట్ల జిరాక్స్ కాపీలతో సహా నిర్ణీత ఫీజుతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలి. ఎవరైనా అభ్యర్థులు ఇంటర్మీడియెట్ లో ప్రవేశం పొందిన ఎడల కళాశాల ప్రిన్సిపాల్ నుండి సంబంధిత సర్టిఫికెట్స్ వారి వద్ద ఉన్నట్లు ధృవీకరణ పత్రం తీసుకురావలెను.

**కౌన్సిలింగ్ జరుగు స్థలము : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు.**

అభ్యర్థుల గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జి.పి.ఎ) ప్రాతిపదిక మరియు రాష్ట్రపతి ఆర్డర్ పై (ప్రెసిడెన్షియల్ ఆర్డర్) అనుసరించి రిజర్వేషను రూల్స్ ప్రకారంగా సీట్లు కేటాయించబడతాయి.

**అడ్మిషన్ పొందిన అభ్యర్థులు వెంటనే సంబంధిత కౌన్సిలింగ్ కేంద్రాలలో కేటాయించిన పాలిటెక్నిక్ కౌంటర్ లో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తూ నిర్ణీత ఫీజును చెల్లించవలయును. ఫీజు వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో పొందుపరచడమైనది.**

తిరస్కరించబడిన అభ్యర్థుల వివరాలు యూనివర్సిటీ వెబ్ సైట్ www.angrau.ac.in లో పొందు పరచడమైనది. అట్టి అభ్యర్థులు కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరు కావలసిన అవసరంలేదు.

**ముఖ్య గమనిక:** 1. పాలిటెక్నిక్ ల వివరాలు మరియు సీట్ల సంఖ్య కొన్ని రోజులలో వెబ్ సైట్ లో చూసుకోగలరు.

2. తాజా మరియు ఏదేని సవరించిన సమాచారము కొరకు యూనివర్సిటీ వెబ్ సైట్ www.angrau.ac.in ను తరచుగా సందర్శించగలరు.

T.V. Satyanarayana

రిజిస్ట్రార్